

మెదడుకు.. మేతేనా?

# కరెంట్ మీటర్

**1** ప్రపంచ బాక్సింగ్ కప్‌లో ఓ భారతీయుడు తొలిసారిగా స్వర్ణ పతకం గెలిచి చరిత్ర సృష్టించాడు. అతని పేరేంటి?

**2** ప్రతి ఏటా వరల్డ్ టేస్ట్ అట్లాస్ సంస్థ అత్యుత్తమ మాంసాహార పదార్థాల జాబితాను విడుదల చేస్తుంది. ఇందులో భారత్‌కు చెందిన ఓ వంటకం మొదటి 50 జాబితాలో చోటు దక్కించుకున్నది. నోరూరించే ఆ వంటకం ఏది?

**3** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్‌గా ఎండీ పాత్రా స్థానంలో నూతనంగా ఎవరు బాధ్యతలు చేపట్టారు?

**4** ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో ఇప్పటివరకు ఎక్కువ వికెట్లు తీసిన బౌలర్‌గా డ్వేన్ బ్రావో 183 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇటీవల ఈ రికార్డును ఎవరు అధిగమించారు?

**5** ఇటీవల తెలంగాణకు చెందిన ఓ పదార్థానికి భౌగోళిక గుర్తింపు వచ్చింది. దీంతో తెలంగాణ నుంచి మొత్తం 18 ఉత్పత్తులకు జీఐ గుర్తింపు దక్కింది. ఆ ఉత్పత్తి ఏది?

**6** ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత మనోజ్ కుమార్ తన 87వ ఏట ఏప్రిల్ 4న కన్నుమూశారు. దేశభక్తి చిత్రాలతో 'భరత్ కుమార్'గా ప్రసిద్ధి చెందిన ఆయన ఏ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయం అయ్యారు?

**7** ఆగ్నేయ ఆసియా దేశం కంబోడియాలో ఓ ఎలుక 2021 నుంచి ఇప్పటివరకు దాదాపు భూమిలో దాచిన 109 బాంబులు, 15 పేలని బాంబులను గుర్తించినట్టు ఓ సంస్థ ప్రకటించింది. వార్తల్లో ప్రముఖంగా నిలిచిన ఆ మూషికం ముద్దుపేరేంటి?

**8** ప్రఖ్యాత బ్రిటిష్ సైకత (ఇసుక) శిల్పి ఫ్రెడ్ డారింగ్టన్ పేరుమీదుగా 'ద ఫ్రెడ్ డారింగ్టన్ శాండ్ మాస్టర్ అవార్డ్' ప్రదానం చేస్తారు. ఈ ఏడాది ఓ భారతీయ సైకత శిల్పి తొలిసారిగా ఈ పురస్కారం దక్కించుకున్నాడు. ఆయన ఎవరు?

**9** ఈ ఏడాది ఏప్రిల్ 4 నాటికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ 50 ఏండ్లు పూర్తి చేసుకున్నది. పర్సనల్ కంప్యూటర్ విభాగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిన ఆ దిగ్గజ సంస్థ ఏది?

**10** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రభుత్వ సలహాదారుడు ఎలాన్ మస్క్‌కు వ్యతిరేకంగా ఆ దేశంలో మొత్తం 50 రాష్ట్రాల్లో భారీ నిరసనలు వెల్లువెత్తాయి. ఏ పేరుతో..?




## జవాబులు

1. హితేశ్ గులియా
2. కీమా
3. పూనమ్ గుప్తా
4. భువనేశ్వర్ కుమార్ (179 ఇన్నింగ్స్‌లో 184 వికెట్లు)
5. వరంగల్ చపాటా మిర్చి (టమాటా మిర్చి)
6. కాంచ్ కీ గుడియా
7. రోనిన్ (ఆఫ్రికన్ జెయంట్ పౌచ్‌డ్ ర్యాట్ జాతికి చెందింది.)
8. సుదర్శన్ పట్నాయక్
9. మైక్రోసాఫ్ట్
10. హ్యాండ్సాఫ్